ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం జిల్లా వార్తలు
8
గురువారం 18 సెప్టెంబరు 2025



వీరుల త్యాగాలు చిరస్మరణీయం

- అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం
- అర్హులకే సంక్షేమ పథకాలు అందేలా ప్రణాళిక
- శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్



పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



మాట్లాడుతున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

ఆసిఫాబాద్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): రాచరిక వ్యవస్థ నుంచి ప్రజా స్వామిక స్వేచ్ఛ కోసం పోరాడిన వీరుల త్యాగం చిరస్మరణీయమని, నాటి పోరాటాల ఫలి తంగా ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని, వీర యోధులను స్మరించుకోవాలని శాసన మం



జాతీయ జెండాను ఎగురవేస్తున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

డలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో బుధ వారం నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ కాంతి లాల్ పాటిల్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దేవిడ్, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డీఎఫ్‌వో నీరజ్‌కుమార్, ఎమ్మెల్యే కోవ లక్ష్మిలతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతకు ముం దు పోలీసులచే గౌరవ వందనం స్వీకరిం చారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్ని వర్గాల ఆభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమ న్నారు. జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు పథకాల ఫలా లను అందిస్తున్నామని అన్నారు. మహలక్ష్మి పథ కం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. ఈ పథకం ద్వారా అడబిడ్డలకు రూ.6,790 కోట్లు ఆదా అయ్యాయన్నారు. ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటిం దని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 1.68 కోట్ల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకొని రూ. 47.26 కోట్ల లబ్ధి పొందారన్నారు. జిల్లాలో 73,500 కుటుం బాలకు మహిళలను కుటుంబ యాజమానిగా గుర్తించి గ్యాస్ రాయితీ సొమ్మును వారి ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు. ఆరోగ్య శ్రీ పరిధిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు పెంచా మని, జిల్లాలో ఈ పథకం ద్వారా 11997 మంది పేదలు వైద్య చికిత్స పొందారని అన్నారు. జిల్లాకు 7,398 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని అన్నారు. గృహజ్యోతి పథకం కింద జిల్లాలోని అర్హులైన 72,817 కుటుంబాలకు రూ. 31.58 కోట్లు రాయితీ అందించడం జరిగిందన్నారు. జిల్లాలో రైతు రుణమాఫీ కింద 51,523 మంది రైతులకు రూ. 465 కోట్లు అందిం చామని అన్నారు.. రైతు భరోసా కింద జిల్లాలో 2025 వానకాలంలో 1,33, 306 మంది రైతుల ఖాతాల్లో రూ. 251 కోట్లు జమఅయ్యాయని అన్నారు. రైతు భీమా కింద జిల్లాలో 75,890 మంది రైతులు పేరు నమోదు చేసుకొగా ఇప్పటి వరకు 501 మంది రైతు కుటుం బాలకు రూ. 5 లక్షల చొప్పున రూ. 25 కోట్లు వారి నామినీల ఖాతాలో జమ చేశామని వివరిం చారు. ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 914 స్వయం సహా యక సంఘాలకు రూ.58.11 కోట్ల రుణాలు అందిం చామని అన్నారు. జిల్లాలో నిర్వ హించిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో 4356 దరఖా స్తులు రాగా 322 దరఖాస్తులు పరిష్క రించామని అన్నారు. మిగతా దరఖాస్తులు పరిశీ లనలో ఉన్నా యని అన్నారు. ప్రతి నియోజక వర్గంలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ లను ప్రభుత్వం నిర్మించనుందని తెలి పారు. కార్యక్రమంలో ఏఎస్పీ చిత్త రంజన్, ఆర్డీవో లోకేశ్వ ర్‌రావు, ఎఫ్‌డీవో సుశాంత్, జిల్లాలోని అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహిం చారు. పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కాంతిలాల్ పాటిల్ జాతీయ జెండాలను ఎ గుర వేశారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డీఎఫ్‌వో నీరజ్‌కుమార్ టిబ్రెవాల్, పీఆర్ ఈఈ కృష్ణ, నీటిపారుదల శాఖఈఈ గుణవంత్‌రావు, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, మండల ప్రత్యేకాధికారి



బండ ప్రకాశ్‌కు బొకే అందజేస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

లక్ష్మీనారాయణ పాల్గొని జెండా ఎగురవేశారు.

వాంకిడి, (ఆంధ్ర జ్యోతి): తెలంగాణ ప్రజా పాలన వేడుకలను బుధవారం మండలంలో ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంస్థల్లో జెండాలు ఎగురవేశారు. ఆయా కార్యక్ర మాల్లో తహసీల్దార్ కవిత, ఎంపీడీవో ఖాజా అజీజొద్దీన్, ఏవో గోపికాంత్, వైద్యాధికారి విన య్, ఐకేపీ ఏపీఎం కోనయ్య, పీఏసీఎస్ చైర్మన్ జాబిరే పెంటు, ఐసీడీఎస్ ఏసీడీపీఎం ఉమా ఫాతిమ, ప్రభుత్వ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చంద్రయ్య, ఎస్టీవో హబీబ్, కేజీబీవీ పాఠశాల ఇన్‌చార్జి ఎస్‌వో మీన, బీఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ అజయ్‌కు మార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నారాయణ పాల్గొన్నారు.

జైనూర్, (ఆంధ్రజ్యోతి): మండలంలో బుధవారం ప్రజ పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్య క్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మే త విశ్వనాథ్‌రావు, సహకార సంఘం చై ర్మన్ కోడప్పా హన్ను పటేల్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యదవ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ సంతోష్‌కుమార్, ప్రత్యేకా ధికారి వెంకట్, అటవీ రేంజ్ అధికారి మజారోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాల యాలు, పాఠ శాలల్లో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎస్సై సర్తాజ్‌పాషా, ఏవో నాగరాజు, ఎంఈవో సునీత, అటవీ రేంజ్ అధికారి ముసావీర్ తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ దామెర వెంకటేశ్వ ర్‌రావు, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎస్సై ఇస్లావత్ నరేష్, మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య, నా యకులు ఎల్ములె మల్లయ్య, టొంబ్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ రహిమోద్దీన్, ఎంపీడీవో సత్యనారాయణ, ఎస్సై సీహెచ్ సురేష్, ఈవో తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రజాపా లన దినోత్సవాన్ని అధికారులు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ సూర్యప్రకాష్, ఎంపీడీవో శంకరమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్‌లో జెండాకు వందనం చేస్తున్న జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్



బెజ్జూరులో జెండాకు వందనం చేస్తున్న అధికారులు, నాయకులు

యూరియా కోసం రైతుల బారులు



సహకార సంఘం వద్ద యూరియా కోసం నిరీక్షిస్తున్న రైతులు

సిర్పూర్(టి), సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం లోని సహకార సంఘం కార్యాలయం వద్ద బుధవారం యూరియా కోసం రైతులు బారులు తీరారు. రైతు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు పహారా మధ్య అధికారులు రైతులకు యూరియా పంపిణీ చేశారు. యూరియా కోసం రైతులు క్యూలైన్‌లో గంటల కొద్ది నిరీక్షించారు. యూరియా కోసం వచ్చిన రైతులకు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో జడ్పీ మాజీ చైర్మన్ కృష్ణారావు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రత్యేక పూజలు.. శోభాయాత్ర



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణులు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): విశ్వకర్మ జ యంతిని పురస్కరించుకుని బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, శోభాయాత్ర నిర్వహించారు. పట్టణంలోని శ్రీ పోతు లూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ చిత్ర పటంతో పట్టణంలో శోభాయాత్ర చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీరాములు, వర్రప్రసాద్, తిరుప తిచారి, సురేష్‌చారి, వెంకటయ్య, భాస్కరచారి, అశోక్, వేణుగోపాల్, భట్టుపల్లి సంతోష్, వెంకన్న, నిఖిల్, మొండి, సంతోష్, రాజు, పెంట య్య తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకల సందర్భంగా శివాలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయ కులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సురేష్‌చారి, సంజీవ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిమజ్జనం చేశారు. పూజా కార్యక్రమాల్లో తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎస్సై సర్తాజ్‌పాషా, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఏలేశ్వరం పురుషోత్తమచారి, రంగనాయక ఆలయ కమిటీ అధ్యక్షుడు తంగడిపల్లి మహేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్, సంఘం నాయకులు చాకటి బ్రహ్మయ్య, ఏలేశ్వరం ప్రభాకర్, వెంకటయ్య, శ్రీరామ మోహన్, శ్రీకాంత్, షణ్ముఖ, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినం



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సరస్వతి, పార్టీ మండల అధ్యక్షులు రవిందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న, నాయకులు నిసార్, అహ్మద్, అశోక్, జీవన్, ప్రేంకుమార్, నారయణ, రవి పాల్గొన్నారు.

కార్యకర్తలు తరలిరావాలి

కాగజ్‌నగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): నాగ్‌పూర్-సికింద్రాబా ద్ మధ్య నడిచే వందేభారత్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు కాగజ్‌నగర్‌లో గురువారం హాల్టింగ్ ఇవ్వనున్నారని, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎమ్మెల్యే హరీష్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కార్యక్రమానికి ఎంపీగోడెం నగేష్ హాజరవుతు న్నారని ఎమ్మెల్యే తెలిపారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

కాగజ్‌నగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ ఈసుగాం క్యాంపులో బుధవారం నిర్వహించిన విశ్వకర్మ, మానసాదేవి వ్రత పూజల్లో ఎమ్మెల్యే హరీష్‌బాబు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

అంబేద్కర్ ఆశయాల సాధనకు పాటుపడాలి



నివాళులు అర్పిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

వాంకిడి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని బీఎస్ఐ జిల్లా అధ్య క్షుడు అశోక్, అన్నారు. అంబేద్కర్ కుమారుడు యశ్వంత్‌రావు అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధవిహార్‌లో ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో, బౌద్ధ గురువు భంతే భరద్వాజ్, అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గం దు ర్గాజీ, జైరాం, సందీప్, విజయ్, దుర్గం శ్యాం రావు, కిషన్, రమేశ్, విఠల్ , రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

కెరమెరి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): యాద శంకర్ మె మో రియల్ ఫౌండేషన్ ట్రస్టు సమకూర్చిన బ్యాగులను మండల విద్యాధికారి ప్రకాష్ బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరి షత్ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్ర స్టు చైర్మన్ సంగిశెట్టి బాబు, ప్రతినిధి శ్రీకాంత్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఆసిఫాబాద్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మారు మూల ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో తెలంగాణ వైద్యవిధాన పరిషత్ ఆధ్వర్యంలో జిల్లాలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఒప్పంద ప్రతిపాదికన ఇటీవల నియమించిన 13 మంది వైద్యులకు నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు జిల్లాలో 13 మంది వైద్యులను నియమించామని అన్నారు. వైద్యులు సమయపాలన పాటిస్తూ సేవ లు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అవినాష్‌కుమార్, వైద్యులు పాల్గొన్నారు.



వైద్యులకు నియామకపత్రాలు అందజేస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

వర్షపు నీటిని పొదుపు చేయాలి..

భూగర్భ జలాన్ని అభివృద్ధి చేసేందుకు వర్షపు నీటిని పొదుపు చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో భూగర్భ నీటి వనరుల శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వర్షం నీటిని భూమిలో ఇంకేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి వనరుల శాఖ ఆధ్వర్యంలో నీటి పొదుపుపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు కా ర్యాలయాలు, పాఠశాలల్లో ఇంకుడు గుంతలు నిర్మించి నీటిని రక్షించి భూగర్భ నీటి మట్టాన్ని పెంపొం దించాలని సూచించారు. కార్యక్ర మంలో భూగర్భ నీటి వనరుల అధికారి సుహాసిని, డీఆర్‌డీవో దత్తా్రరావు, డీపీవో భిక్షపతిగౌడ్, నీటిపారుదలశాఖ ఈఈ గుణవం త్‌రావు, మిషన్ భగీరథ ఈఈ సిద్దిఖ్, ఉద్యానవనశాఖ అధికారి నదీం తదితరులు పాల్గొన్నారు.

పోషణ మాసంపై సమీక్ష.

కలెక్టరేట్‌లో మహిశ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పోషణ మా సం నిర్వహణపై సంబంధితశాఖల అధికారులతో కలెక్టర్ వెంకటేష్ దోత్రే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిదో రాష్ట్రీయ పోషణ మాసం 2025లో భాగంగా అక్టోబరు 16వ తేదీ వరకు రోజు వాదీగా నిర్వహించే కార్యక్రమాలను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని సూ చించారు. పిల్లల్లో ఉబకాయం తగ్గించడం, శిశువులు చిన్న పిల్లల ఆ హార పద్ధతులు పోషకాహార ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని చె ప్పారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు ఆరు సంవత్సరం లో పు ఉన్న పిల్లలకు పోషకాహార ఫలితాలను మెరుగు పరచాలని సూ చించారు. సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, డీఆర్‌డీవో దత్తారావు, డీఎంహెచ్‌వో సీతారాం, డీపీవో భిక్షపతిగౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



ఆసిఫాబాద్‌లో రక్తదానం చేస్తున్న బీజేపీ నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను బుధవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు దోని శ్రీశైలం, అరిగెల మల్లిఖార్జున్ యాదవ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రధాని 76వ పుట్టిన రోజు సందర్భంగా 76 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. కార్యక్ర మంలో కిరణ్, పెంట య్య, ప్రహ్లాద్, రాజేంద్రప్ర సాద్, శరత్, దీపక్‌రావు, మురళీ గౌడ్, శ్రీకాంత్, సంతోష్, కోటేష్ పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బీజేపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జాడి తిరుపతి, నాయకులు తంగడిపల్లి నిలేష్, సంజీవ్, తిరుపతి, రాకేష్, శ్యామల కిరణ్, బాలకృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, (ఆంధ్రజ్యోతి): మండలంలో బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు డోకె రామన్న, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎల్ములె మల్లయ్య, నాయకులు సత్పుతె తుకరాం, పవన్, రంగన్న, మెహన్, పోచన్న, ఓం, భిక్షపతి, జగదీష్ తివారీ, బాల య్య, మురళి, పురుషోత్తం చారీ, నానాజీ, బాబురావు, కారూజీ, లచ్చన్న, భీమేష్, సత్తయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను నిర్వహిచారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): మండలలోని గోలేటి వృద్ధాశ్రమంలో ప్రధాని నరేంద్ర పోదీ జన్మదిన వేడుకలు నిర్వహిచారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కేసరి అంజనేయులు గౌడ్, జిల్లా కార్యదర్శి నవీన్‌గౌడ్ ఆశ్రమం నిర్వహకులు తేజ దుర్గం వసంత్‌రావు, నంది శేఖర్, ఆవుల శేఖర్, సంతోష్, మహేష్ పాల్గొన్నారు.

'కల్యాణలక్ష్మి' చెక్కులు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

వాంకిడి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి 30 మంది మహిళలకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కవిత, పీఏసీఎస్ చైర్మన్ జాబిరే పెంటు, మాజీ జడ్పీటీసీ అజయ్ కుమార్, మాజీ సర్పంచులు బండె తుకారాం, సయ్యద్ అయ్యూబ్, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

ఆసిఫాబాద్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిం చాలని ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న డెయిలీవేజ్ వర్కర్లు కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న నిరవధిక సమ్మె బుధవారం నాటికి ఆరో రోజుకు చేరుకుంది. కలెక్టరేట్ నుంచి కుమర ంభీం చౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ, వర్కర్స్ సం ఘం నాయకులు రాజేందర్, కృష్ణామాచారి, ప్రభాకర్, వసంత్‌రావు, శ్యాంరావు, కోటయ్య, లక్ష్మిబాయి, రాధబాయి పాల్గొన్నారు.

సమతుల ఆహారం.. సంపూర్ణ ఆరోగ్యం



- అక్టోబరు 16 వరకు 'పోషణ మాసం'
- అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహణ

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మాత శిశు మరణాలను నివారించడంతో పాటు ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా ప్రభుత్వం పోషణ మాసం మాసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం అందిస్తూ పోషణ స్థాయిని పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. గురువారం నుంచి ప్రారంభమయ్యే పోషణ మాసోత్సవాలు అక్టోబరు 16వ తేదీ వరకు కొనసాగుతాయి. ఈ పోషణ మాసంలో గర్భిణులు, బాలింత లతో సమావేశాలను ఏర్పాటు చేసి పౌష్టికాహారం పై అవగాహన కల్పించనున్నారు. స్వయంగా అంగన్‌వాడీలు తయారు చేసిన పౌష్టికాహారాన్ని వారికి అందించనున్నారు.

పోషణ మాసం కార్యక్రమాలు ఇలా..

- స్థానిక ఉత్పత్తులు, బొమ్మలు, పౌష్టికాహారం పదార్థాల వినియోగంపై అవగాహన.
- గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లల పోషణపై సూచనలు ఇస్తారు. అనుబంధ ఆహారాల తయారీ, వంటకాల పోటీలు నిర్వహిస్తారు.
- కిశోర బాలికలకు వైద్య పరీక్షలతో పాటు పిల్లల బరువు, ఎత్తు, కొలతలను తీస్తారు. ఆహారంలో నూనె వినియోగం తగ్గించడంపై అవగాహన.
- చిన్నారుల తల్లిదండ్రులు, సంరక్షకులకు అనుబంధ ఆహారంపై పోటీలు, తల్లిదండ్రులతో పోషకాహారం ప్రతిజ్ఞ. అంగన్‌వాడీ కేంద్రాల్లో కథలు చెప్పడం, బొమ్మల ప్రదర్శన, వాటి ద్వారా ఈసీసీఈ సెషన్, 0-3 ఏళ్ల పిల్లల అరంభ అభివృద్ధి ప్రేరణ కోసం దృష్టి సారించాల్సిన కార్యక్రమాలు తల్లిదండ్రులతో చేయించడం.
- పోషణ లోపం ఉన్న పిల్లలకు ఆరోగ్య పరీక్షలు, అకలి పరీక్షలు, గ్రోత్ మానిటరింగ్, పిల్లల బరువు, ఎత్తు కొలవడం.
- బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాపడం, పిల్లల అనుబంధ ఆహారంపై అవగాహన.
- ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, జీవన శైలిపై అవగాహన.
- స్థానిక వంటకాలు, చిరు ధాన్యాలు, కూరగాయలు, స్వదేశీ బొమ్మల తయారీ.
- పోషణ మిషన్ వంద రోజుల ప్రచారం, గ్రామ, వార్డు సభలు, పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ, గృహ సందర్శన, అంగన్‌వాడీ కేంద్రాల్లో శుభ్రత అంశాలపై అవగాహన కల్పించడం.

ఐదు ఐసీడీఎస్ ప్రాజెక్టులు

జిల్లాలో ఐదు ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. 973 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. 0-6నెలల పిల్లలు 2272 మంది, 7నెలల నుంచి 3 ఏళ్ల లోపు 19,799 మంది, 3 నుంచి 6 సంవత్సరాల లోపు 23,160 మంది ఉన్నారు. కిశోర బాలికలు 21,516 మంది, గర్భిణులు 5,534 మంది, బాలింతలు 2,373 మంది ఉన్నారు. కాగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇప్పటికే గర్భిణులు, బాలింతలు, మూడేళ్లలోపు పిల్లలకు పాలు, గుడ్లు, బాలా మృ తంతో పాటు పలు రకాల పౌష్టికాహారాన్ని అంది స్తున్నారు. అదే విధంగా పిల్లల ఎత్తు, బరు వు తీసుకొని వారికి అవసరమైన వైద్య పరీక్షలను చేయిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే ఐదేళ్లలోపు పిల్లలకు ప్రాథమిక విద్యతో పాటు గర్భిణులు, బాలింతలు, పిల్లలకు సంపూర్ణ మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. ప్రతి నెల 30 గుడ్లు, రోజు ఒక్కొక్కరికి 200 మిల్లీ లీటర్ల పాలను ఇస్తూ మాతాశిశు ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం..

అడెపు భాస్కర్, జిల్లా సంక్షేమాధికారి



గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్నాం. గర్భిణులు, బాలింతలు పోషకా హారం తీసుకుంటే మాతా శిశు మరణాలను తగ్గించవచ్చు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన, జన్మదిన వేడుకలను కూడా నిర్వహించనున్నాం.

చికిత్సపొందుతూ యువకుడి మృతి

జైపూర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందారం గ్రామానికి చెందిన పత్తి రాజ్‌కుమార్ (33) అనే వ్యక్తి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం రాజ్‌కుమార్ కూలీ పనులు చేస్తూ జీవించేవాడు. కొన్ని రోజుల నుంచి కూలీపనికి వెళ్లకుండా ఖాళీగా ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ క్రమంలో భార్య, తల్లిదండ్రులు పనికి వెళ్లాలని, పనికి వెళ్లకపోతే ఇల్లు ఎలా గడుస్తుందని మందలించారు. గత నెల 20వ తేదీన రాజ్‌కుమార్ తన భార్యతో గొడవ పడి నేను పనికి వెళ్లనని నేను చచ్చిపోతానని చెప్పి ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం చికిత్స పొందిన తర్వాత అక్కడ నుంచి ఈ నెల 10న గోదావరిఖనిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందిటన్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య , కూతురు, కొడుకు ఉన్నారు. మృతుడు రాజ్‌కుమార్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

10 రాయితీ సిలిండర్లు పట్టివేత

వాంకిడి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పలు హోటళ్లలో బుధవారం తనిఖీలు నిర్వహించి అక్రమంగా వినియోగిస్తున్న 10 రాయితీ సిలిండర్లను పట్టుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శ్రీనివాస్, రాజ్‌కుమార్ తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్‌లలో కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వాడాలని వారు సూచించారు.

శిల్పకళ, వాస్తుశిల్పి మూలపురుషుడు విశ్వకర్మ



విశ్వకర్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, అధికారులు, నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): శిల్పకళ, వాస్తుశిల్పి మూలపురుషుడు విశ్వకర్మ అని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలకు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్‌లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి శిల్పులకు విశ్వకర్మ ఆదర్శ ప్రాయుడన్నారు. అర్కిటెక్చర్ అభివృద్ధి చెందని సమయంలో గొప్ప నైపుణ్యంతో ఎన్నో రాజ భవనాలను నిర్మించిన గొప్ప నైపుణ్యకారుడని కొనియాడారు. ఇంజనీరింగ్ విద్యార్థులకే కాకుండా చేతి వృత్తి కళాకారులు కూడ ఈయనను అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమాధికారి సజీవన్, ఏఎస్పీ చిత్తరంజన్, సబ్‌కలెక్టర్ శ్రద్ధశుక్లా, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు భాస్కరాచారి, అశోక్, సురేష్‌చారి, వేణుగోపాల్, రాధాకృష్ణచారి, వెంకన్న, సంతోష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నియామకపత్రాలు అందజేత

కాగజ్‌నగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ నిర్వహణలో కొనసాగుతున్న ఆసుపత్రిల్లో కాంట్రాక్టు పద్ధతిపై ఎంపికైన ఏడుగురు వైద్యులకు నియామక పత్రాలను ఎమ్మెల్యే హరీష్ బాబు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సీతారాం, డీసీహెచ్ఎస్ డాక్టర్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి సీతారాం అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ ఆసుపత్రిలో బుధవారం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 15 రోజుల పాటు ప్రతి ఆరోగ్య ఉప కేంద్రాలలో ప్రత్యేక శిబిరాలను నిర్వహించి మహిళలకు వైద్య పరీక్షలను నిర్వహించనున్నా మని తెలిపారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెం డెంట్ ప్రవీణ్, అడిషనల్ డీఎంహెచ్‌వో సిద్ధార్థ పాల్గొన్నారు.

పోరాట యోధుడు కుమరం భీం

కెరమెరి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పోరాట యోధుడు కుమురంభీం ఆదివాసీల ఆరాధ్య దైవమని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. జోడేఘాట్‌లో ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి బుధవారం కుమరంభీం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అక్టోబరు 7న నిర్వహించే భీం వర్ధంతి కార్యక్రమానికి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సరస్వతి, ఆదివాసీ సంఘాల నాయకులు బుర్స పోచయ్య, సిడాం శంకర్, జాబరి రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

విమోచన దినం అధికారికంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

కాగజ్‌నగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఎమ్మెల్యే హరీష్‌బాబు అన్నారు. స్థానిక రాజీవ్‌గాంధీ చౌరస్తాలో బుధవారం జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించడం సిగ్గుచేటన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్రం సాధించిన రోజుని ప్రభుత్వం నిర్వహించక పోవడం సరికాదని తెలిపారు. కార్యక్ర మంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సొల్లులక్ష్మి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణకుమారి, గుల్బం చక్రపాణి, జిల్లా అధికార ప్రతినిధి అంజ నేయులు గౌడ్, జిల్లా కార్యదర్శి నవీన్ గౌడ్, సీనియర్ నాయకులు కుందారపు బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి పసుపులేని మల్లేష్, ట్రెజరర్ మండల మధు, మంజుల, వెంకన్న, సీనియర్ నాయకుడు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

జైనూర్, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ మండల అధ్యకుడు మెస్రం జ్ఞానేశ్వర్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేంద్రే శభోద్, ఆత్రం అర్జున్, ధర్మేందర్, ప్రవీణ్, సతీష్, గణేశ్, ఉమేష్ పాల్గొన్నారు.



క్రీడలకు యాజమాన్యం పెద్దపీట



మాట్లాడుతున్న గుర్తింపు సంఘం నాయకుడు మల్లేశ్

మందమర్రిటౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో క్రీడలకు యాజమాన్యం పెద్దపీట వేస్తోందని గుర్తింపు సంఘం బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగాం మల్లేశ్ అన్నారు. మందమర్రి ఏరియా 61వ కార్మిక వార్షిక క్రీడల్లో భాగంగా బుధవారం నిర్వహించిన బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సింగరేణిలో పతకాలు సాధించే క్రీడాకారులకు యాజమాన్యం అండగా నిలువాలని తెలిపారు. వర్క్‌షాపు జేఈ జయక్రిష్ణ మాట్లాడుతూ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు గత రెండు సార్లు మందమర్రి ఏరియా సింగరేణిలో చాంపియన్‌గా నిలువడం గొప్ప విషయమన్నారు. ఈ సారి కూడ క్రీడానైపుణ్యం ప్రదర్శించి మూడోసారి హ్యాట్రిక్ చాంపి యన్‌షిప్ సాధించాలన్నారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివక్రిష్ణ, బాల్‌బాడ్మింటన్ కెప్టెన్ బానయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై పట్టింపు కరువు

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలకు ఓట్లు, సీట్లు తప్ప కార్మిక సమస్యలపై పట్టింపు లేకుండా పోయిందని గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం (జీఎల్‌బీకేఎస్-ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర సలహాదారు టి. శ్రీనివాస్ ఆరోపించారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణిలో లాభాల వాటా ప్రకటన, సొంతింటి పథకం, పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మినహాయింపు, తదితర అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పుకుంటూ రెండు యూనియన్ల నాయకులు కాలయాపన చేస్తున్నారన్నారు. అయా యూనియన్లు యాజమాన్యానికి అనుకూలంగా ఉంటూ పైరవీలు చేసుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే సమ్మె నోటీసు ఇచ్చి, అన్ని యూనియన్లతో కలిసి ఆందోళనలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో జీఎల్‌బీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌సీసీడబ్ల్యూయూ-ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బ్రహ్మానందం, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు తిరుపతిరెడ్డి, అరుణ, నాయకులు సత్యం, ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరించిన అధికారులు

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా అధికారులు జెండా ఆవిష్కరించారు. బంగారు తెలంగాణ కోసం సింగరేణీయులు ఎంతో కృషి చేస్తున్నారని శ్రీరాంపూర్ జీఎం ఎం శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా జీఎం కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఉద్యోగులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్ రెడ్డి, డీజీఎం(పర్సనల్) అనిల్ కుమార్, డీజీఎం(ఐఈడీ) రాజన్న, డీజీఎం(సివిల్) ఆనంద్ కుమార్, డీజీఎం (ఫారెస్ట్) హరినారాయణ, సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిటౌన్, (ఆంధ్రజ్యోతి): మందమర్రిలోని జీఎం కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి జీఎం రాధాక్రిష్ణ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం విజయప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షుడు రమేశ్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుం దర్, డీజీఎం ఈఅండ్ఎం ఆర్‌వీఎస్ ఆర్‌కే ప్రసాద్‌పాల్గొన్నారు.

జైపూర్, (ఆంధ్రజ్యోతి): ఎస్టీపీపీలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్టీపీపీ ఈడీ చిరంజీవి జాతీయ జెం డాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జీఎం శ్రీనివాసులు, అధికారులు నర్సింహారావు, సత్యనారాయణ, సంతోష్‌కు మార్, మురళీదర్, శ్రీనివాస్, అజాజుల్లాఖాన్, పంతుల, కిరణ్ బాబు పాల్గొన్నారు.

రెబ్బెన,(ఆంధ్రజ్యోతి): పూర్వీకులు త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చాలంటే ముందు మన సింగరేణి బంగారం కావాలని జీఎం ఎంవిజయభాస్కర్‌రెడ్డి అన్నారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు కిరణ్, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు మచ్చగిరి నరేందర్, ఎస్ఓటు జీఎం కె.రాజమల్లు, ఏరియా ఇంజనీర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



శ్రీరాంపూర్‌లో జెండాకు వందనం చేస్తున్న జీఎం శ్రీనివాస్



మందమర్రిలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జీఎం రాధాక్రిష్ణ



రెబ్బెనలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు, నాయకులు

కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలి

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య అన్నారు. ఆర్‌కే 5, ఆర్‌కే న్యూటెక్, శ్రీరాంపూర్ ఓసీపీలలో బుధవారం నిర్వహించింన గేట్ మీటింగ్‌ల్లో ఆయన మాట్లాడారు. కుట్రపూరితంగానే ఈ ఆర్థిక సంవత్సరం లాభాల వాటా ప్రకటించలేదన్నారు. ఆగస్టు 24న సింగరేణి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం జరిగిందని, అయినా ఇంతవరకు లాభాలపై ప్రకటన చేయలేదన్నారు. గత స్ట్రక్చర్ సమావేశాల్లో ఇచ్చిన హామీలపై సర్క్యులర్లు ఇవ్వనందునే తామ ఈ నెల 12న జరగాల్సిన స్ట్రక్చర్ సమావేశం బహిష్కరించామన్నారు. అన్ని సమస్యలు పరిష్కరిస్తూ సర్క్యులర్లు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19వ తేదీన అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా, ముట్టడి చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఉప ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, పిట్ కార్యదర్శులు మోతె లచ్చన్న, నర్సింగరావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

కాగజ్‌నగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలంలోని రాస్పెల్లి, కస్తూర్బా పాఠశాలలను అదనపు డైరెక్ట ర్, ప్రత్యేక అధికారి శ్రీనివాస చారి బుధ వారం తనిఖీ చేశారు. అనంతరం డివి జనల్ వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసి న సమీక్షా సమావేశంలో ఆయన మా ట్లాడారు. ప్రతి విద్యాశాఖ అధికారి ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి 10 గంటల మధ్య కనీసం ఒక పాఠశాలనైనా తప్పనిసరిగా సందర్శించాలన్నారు. అలాగే బడికి వచ్చే విద్యార్థుల పేర్లు నమోదు చేసి వాస్తవ హాజరు యుడీఐఎస్ఈ వివరాలతో సరిపోయేలా చూసుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో సైన్స్ అధికారి మధూకర్, ప్లానిం గ్ కోఆర్డినేటర్ అబిద్‌అలి, క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్,మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

లాభాల వాటా కోసం కార్మికుల ఎదురుచూపులు

మందమర్రిటౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో 2024-25 ఆర్థిక సంవత్స రానికి సంబంధించి లాభాలవాటా కోసం కార్మికులు ఎదురుచూస్తున్నారు. ఈ లాభాలవాటాకు సంబంధించి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టీ విక్రమార్కతో పాటు సింగరేణి సీఎండీ బలరాం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో బుధవారం సమావేశమయ్యారు. ఈ సమావేశం నేపథ్యంలో రెండు రోజుల్లో లాభాల వాటా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని జోరుగా చర్చ జరుగుతోంది.

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతాహీ సేవా, స్పెషల్ క్యాంపెయిన్ 5.0లో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత కోసం కొంత సమయం కేటాయించాలన్నారు. ఏడాదికి 100 గంటలు, వారానికి 2 గంటల చొప్పున శ్రమదానం చేసి పరిశుభ్రత పాటించే తెలంగాణ సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్ రెడ్డి, డీజీఎం(పర్సనల్) అనిల్ కుమార్, డీజీఎం(ఐఈడీ) రాజన్న, డీజీఎం(సివిల్) ఆనంద్ కుమార్, డీజీఎం(ఫారెస్ట్) హరినారాయణ, సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగులు తమ ఇంటిని ఎలాగైతే పరిశుభ్రంగా ఉంచుకుంటారో అదే విధంగా పరిసరాలను, పని ప్రదేశాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని జీఎం ఎం.విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. బుధవారం గోలేటి జీఎం కార్యాలయ ఆవరణలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు కిరణ్, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు మచ్చగిరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సు ఢీకొని మహిళ మృతి

తాండూర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేచిని క్రాస్‌రోడ్డు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పోగుల నానక్క (39) అనే మహిళ మృతి చెందింది. గోపాలరావుపేట గ్రామానికి చెందిన నానక్క రేచిని గ్రామానికి యూరియా కోసం ద్విచక్రవాహంపై వస్తోంది. ఈ క్రమంలో రేచిని వద్ద స్కూల్ బస్సు ఢీకొట్టింది. తీవ్రగాయాలు కాగా కరీంనగర్‌కు తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలో మృతిచెందిందని ఎస్‌ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. మృతురాలు నానక్క భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తికి తీవ్రగాయాలు

భీమారం, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుందారం క్రాస్ రోడ్డు వద్ద రోడ్డుపై ద్విచక్రవాహనం అదుపు తప్పి కింద పడిన ఘటనలో జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన బిజిగిరి తిరుపతి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. చెన్నూరు నుంచి మంచిర్యాలకు వెళ్తుండగా ద్విచక్రవాహనం అదుపుతప్పి కింద పడడంతో కాళ్లు, చేతులకు, తలకు గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్‌లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కల్వర్టుకు మరమ్మతులు

వేమనపల్లి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బుయ్యారం సమీపంలో భారీ వర్షాలకు కోతకు గురైన కల్వర్టుకు బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు మరమ్మతులు చేయించారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు మధుకర్‌గౌడ్, శ్రీకాంత్, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, ముల్కల్ల సత్యనారాయణ, నికాడి భగవంత్‌లు కలిసి ట్రాక్టర్లతో కోతకు గురైన చోట మట్టిపోయించి రోడ్డును చదును చేయించారు. దీంతో వాహనాల రాకపోకలు సజావుగా సాగుతున్నాయి.

దశాబ్దాల కల నెరవేరనున్న వేళ..


బురదమయంగా ఉన్న పొట్యాల-గంగారం రోడ్డు

- రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.15 కోట్లు మంజూరు
- సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు

నెన్నెల, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్న వెంకటాపూర్ పంచాయతీ పరిధిలోని పొట్యాల, కొంపల్లి గ్రామాల ప్రజల దారి కష్టాలు తీరనున్నాయి. గంగారం వరకు బీటీ రోడ్డుతో పాటు చెరువు మత్తడిపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రత్యేక చొరవతో పనుల కోసం ఐటీడీఏ రూ. 3.15 కోట్లు కేటాయించింది. ఈ పనులు పూర్తయితే ఆయా గ్రామాలకు దూరాభారం తగ్గడంతో పాటు రోడ్డు, రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. తమ దశాబ్దాల కల నెరవేరబోతుండటంతో ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నిధుల మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే చిత్రపటానికి ఆ ప్రాంత ప్రజలు క్షీరాభిషేకం చేశారు.


బ్రిడ్జి నిర్మించే మత్తడి ఇదే

ఐటీడీఏ నిధులు

గంగారం నుంచి పొట్యాల, కొంపల్లె వరకు బీటీ రోడ్డు, పెద్ద చెరువు మత్తడిపై బ్రిడ్జి నిర్మాణానికి రూ. 3.15 కోట్ల నిధులను సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) మంజూరు చేసింది. ప్రతిపాదిత రోడ్డు, వంతెనల నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలిచే పనిలో అధికారులున్నారు. సత్వరం టెండరు ప్రక్రియ పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అధికారులను ఆదేశించారు. వచ్చే వర్షాకాలంలోగా పనులు పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నారు.

మెరుగైన సౌకర్యం...తగ్గనున్న దూర భారం

పొట్యాల, కొంపల్లి గ్రామాల ప్రజలకు ఎలాంటి అవసరం పడినా ఆవడం గ్రామానికి వెళ్లాల్సి ఉంటుంది. మండల కేంద్రానికి సైతం గంగారం, ఆవడం మీదుగానే వెళ్లాలి. వర్షాకాలంలో చెరువు కట్ట దారి బురదమయంగా మారుతుంది. గుంతలతో కనీసం కాలినడకన కూడా వెళ్లలేని దుస్థితి ఉంటుంది.

మత్తడి పారుతుండటంతో ప్రమాదకరంగా దాటాల్సి వస్తుంది. దీంతో ఇక్కడి ప్రజలు కొత్తూరు, చిన్న వెంకటాపూర్ గ్రామాల మీదుగా భీమారం మండలంలోని ఎలిబెల్లి క్రాసింగ్ నుంచి ఎనిమిది కిలోమీటర్లు అదనంగా ప్రయాణించి ఆవడం చేరుకోవాల్సి ఉంటుంది. కొత్త బ్రిడ్జి, రోడ్డు నిర్మాణం పూర్తయితే రెండు కిలో మీటర్లలో గమ్యం చేరుకోవచ్చు. పెద్ద చెరువు కింద 300 ఎకరాల ఆయకట్టు ఉంది. గంగారం, పొట్యాల, కొత్తూరు రైతులకు చెరువు కింద పొలాలు ఉన్నాయి. రైతుల వాహనాలు వెళ్లక ఎరువుల బస్తాలు మోసుకెళ్లాల్సి వస్తోంది. రైతులందరికీ కొత్త రోడ్డుతో ఇబ్బందులు దూరం కానున్నాయి. ప్రాథమిక విద్య పూర్తి చేసిన ఈ ప్రాంత విద్యార్థులు ఆవడంలోని హైస్కూల్‌కు వెళ్తారు. పిల్లలందరికీ మెరుగైన రోడ్డు, రవాణా సౌకర్యం కలుగుతుంది.

ప్రయాణ ఇబ్బందులు తీరుతాయి

అమరగాని లక్ష్మణ్, కొంపల్లి



ప్రతి యేటా వర్షాలతో పాటు మా కష్టాలు ప్రా రంభమవుతాయి. మోకాలి లోతు బురదతో చెరువు కట్ట రోడ్డు నడవరాకుండా ఉంటుంది. ప్రాణభయం తో మత్తడి దాటుతున్నాం. గంగారం వరకు కొత్త బీటీ రోడ్డు, పెద్ద చెరువు మత్తడిపై బ్రిడ్జి నిర్మిస్తే మా ఇబ్బందులు తీరుతాయి. మా కష్టాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే స్పందించారు. నిధుల మంజూరుకు కృషి చేశారు. ఆయనకు ఇక్కడి ప్రజలందరూ రుణపడి ఉంటారు.

పొలం పనులకు వాహనాలపై వెళ్లొచ్చు

సొట మల్లేష్ గంగారం



పెద్ద చెరువు ఆయకట్టులో నాకు పొలం ఉంది. వానాకాలం పొలం వద్దకు వెళ్లాలంటే చాలా ఇబ్బంది. ఎరువు బస్తాల చేరవేతకు వాహనాలు, ఎడ్లబం డ్లు వెళ్లని పరిస్థితుల్లో మోసుకొని వెళ్తున్నాం. చెరువు కట్ట మీద రోడ్డు వేస్తే సులువుగా వాహనాలతో పొలం వరకు వెళ్లొచ్చు. నిధులు మంజురు కావడం సంతోషంగా ఉంది. పనులు కూడా వేగంగా పూర్తి చేస్తే ఇక్కడి రైతుల కష్టాలు తీరుతాయి.

దూరం తగ్గుతుంది

యాదనబోయిన వినయ్‌కుమార్, విద్యార్థి, పొట్యాల



ఉన్నత పాఠశాల విద్యార్థులు, కాలేజీలకు వెళ్లేవారు ఏడెనిమిది కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వస్తోంది. గంగారం-పొట్యాల బీటీ రోడ్డు నిర్మిస్తే దూరాభారం తగ్గుతుంది. ఆటోల్లో అధిక చార్జీలు చెల్లించి వెళుతున్నాము. కొత్త రోడ్డు వేస్తే ఇక గ్రామాల చుట్టు తిరిగి వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఆవడం వెళ్లే పిల్లలు సైకిళ్లపై కూడా వెళ్లొచ్చు.

యూరియా కోసం ఆందోళన చెందవద్దు

- జిల్లా ఇన్‌చార్జి వ్యవసాయాధికారి సురేఖ


యూరియా పంపిణీకి పరిశీలిస్తున్న జిల్లా ఇన్‌చార్జి వ్యవసాయాధికారి, నీల్వాయి సహకార సంఘం కార్యాలయం ఎదుట యూరియా కోసం క్యూలో ఉన్న రైతులు

హాజీపూర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): రైతులు ఆందోళన చెందవద్దని, పంటలకు సరిపడే యూరియా తెప్పిస్తున్నామని జిల్లా ఇన్‌చార్జి వ్యవసాయాధికారి సురేఖ అన్నారు. బుధవారం మండలంలోని పడ్తన్‌పల్లి పీఏసీఎస్‌లో యూరియా పంపిణీని మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు యూరియా సరిపోవడం లేదని పడ్తన్‌పల్లి గ్రామస్థులకే యూరియా ఇవ్వాలని, మిగితా గ్రామాలకు ఇక్కడ యూరియా ఇవ్వవద్దని గ్రామసులు ఆందోళన చేయడంతో వారికి సర్దిచెప్పారు. ఏడీఏ క్రిష్ణ, ఎస్‌ఐ స్వరూప్‌రాజ్, ఏవో క్రిష్ణ పాల్గొన్నారు.

నస్పూర్: మంచిర్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నస్పూర్ పట్టణంలోని సీతారాంపల్లిలోని రైతు వేదిక వద్ద బుధవారం యూరియాను పంపిణీ చేశారు. 120 మంది రైతులకు 266 యూరియా బస్తాలను అందించామని వ్యవసాయ శాఖ అధికారి మహేందర్ తెలిపారు. మున్సిపల్ మాజీ చైర్మన్ సురిమిల్ల వేణు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారి సత్యనారాయణ, మాజీ డైరెక్టర్ ధరణి మధుకర్, వ్యవసాయ శాఖ విస్తారణాధికారి తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

- **రైతుల పడిగాపులు**

వేమనపల్లి: వేమనపల్లి మండలంలో యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. మండలంలోని నీల్వాయి సహకార సంఘం కార్యాలయం వద్ద యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలైన్‌లో ఉండి పడిగాపులు కాచారు. మంగళవారం సహకార సంఘం కార్యాలయానికి 662 యూరియా బస్తాలు వచ్చాయి. వీటిని పంపిణీ చేసేందుకు బుధవారం అధికారులు ఏర్పాట్లు చేశారు. దీంతో యూరియా బస్తాల కోసం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వెయ్యి మందికి పైగా రైతులు కార్యాలయం వద్దకు చేరుకుని క్యూలో ఉన్నారు. మండల వ్యవసాయాధికారి వీరన్న ఒక్కో రైతుకు ఒక్కో బస్తా చొప్పున 662 మంది రైతులకు యూరియా టోకెన్లను అందించారు.

తాండూర్: మండలంలోని అచ్చలాపూర్, రేచిని గ్రామాల్లో బుధవారం యూరియా కోసం రైతులు క్యూలో గోసలు పడ్డారు. మండల వ్యవసాయాధికారులు సుమారు 28 టన్నుల యూరియాను పంపిణీ చేశారు. పాస్‌బుక్, ఆధార్‌కార్డు ఆధారంగా ఒక రైతుకు ఒక బస్తాను అందించారు. కొంత మంది రైతులకు యూరియా దొరక్కపోవడంతో వెనుదిరిగి వెళ్లిపోయారు. సీఐ దేవయ్య, ఎస్‌ఐ కిరణ్‌కుమార్, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

గనులను పరిశుభ్రంగా ఉంచాలి

మందమర్రిటౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కార్మికులు పని చేసే పని ప్రదేశాలతో పాటు డిపార్టుమెంట్ల వద్దగనుల ఆవరణలో చెత్తాచెదారం లేకుండా ముందుకు సాగాలని మందమర్రి జీఎం రాధాకృష్ణ తెలిపారు. బుధవారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం విజయ్‌ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్, పీఎం శ్యాంసుందర్,పర్యావరణ అధికారి వెంకట్‌రెడ్డి, అధికారులు ప్రసాద్, శంకర్ పాల్గొన్నారు.

జైపూర్: ఎస్టీపీపీలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎస్టీపీపీ ఈడీచిరంజీవి, జీఎం శ్రీనివాసులు మాట్లాడుతూ మహాత్మాగాంధీ కలలు కన్న పరిశుభ్రమైన అభివృద్ధి చెందిన దేశంగా తయారు చేయడంలో అందరు పాటుపడాలన్నారు. అధికారులు నర్సింహారావు, సత్యనారాయణ, సంతోష్‌కుమార్, మురళీధర్, శ్రీనివాస్, అజాజుల్లాఖాన్, పంతుల, కిరణ్‌బాబు , వాసుదేవమూర్తి, చంద్రమణిలు పాల్గొన్నారు.

పోడు పట్టాలు అందించే వరకూ బీజేపీ పోరాటం

దండేపల్లి సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ గిరిజనులు సాగుచేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చే వరకు పోరాటం చేస్తామని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. పోడు వ్యవసాయం కోసం ఆందోళన చేస్తున్న దండేపల్లి మండలంలోని లింగాపూర్ అటవీ బీట్‌లో దమ్మనపేట, మామిడిగూడకు బుధవారం కాలినడక వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ దమ్మనపేట చెందిన గిరిజనులు పోడు భూమిలో నాలుగునెలల నుంచి నివాసం ఉంటు సాగు చేస్తున్నారు. అటవీ శాఖ అధికారులు ఆదివాసీలు సాగు చేసిన పంటలను ధ్వంసం చేయడంతో పాటు వారి పట్ల ఫారెస్ట్ సిబ్బంది అసభ్యకరమైన వీడియోలు తీస్తూ వారిపై అక్రమ కేసులు నమోదు చేయడంపై ఆయన మండిపడ్డారు. గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి అర్హులైన గిరిజనులకు పోడు వ్యవసాయ భూములకు పట్టాలు అందించి వారికి న్యాయం చేయాలన్నారు. గిరిజనుల సమస్యలపై గవర్నర్ దృష్టికి తీసుకెళ్లి పోడు పట్టాలు వచ్చే వరకు బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి న్యాయం చేస్తామని గిరిజనులకు హామీ ఇచ్చారు. అనంతరం వారి సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు రవిగౌడ్, నాయకులు రాజయ్య, ముకేష్‌గౌడ్, సంతోష్, అనిల్, లక్ష్మణ్, వెంకటేష్, మల్లేష్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చెన్నూరు: మండల కేంద్రంలోని 108 వాహనంలో పనిచేస్తున్న ఈఎంటీ పోచన్న, వేమనపల్లి 108లో పనిచేస్తున్న ఈఎంటీ జాడి స్వరూప, 102 అంబులెన్స్ కెప్టెన్ శంకర్‌లకు చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం కలెక్టర్ కుమార్ దీపక్ అవార్డు అందించారు. రాష్ట్రంలోనే 108 సేవల్లో చెన్నూరు, వేమనపల్లిలు ప్రథమ స్థానంలో ఉండడంతో అవార్డు వచ్చిందని తెలిపారు. డీఎంహెచ్‌వో అనిత, 108 ప్రధాన కార్యాలయం అధికారి కిశోర్, ప్రోగ్రాం మేనేజర్ స్వామాట్, సంపత్, సూపరింటెండెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు.

- చెన్నూరు మండలంలోని కిష్టంపేట గ్రామంలోని తాటి వనంలో బుధవారం 87 మంది గౌడ కులస్థులకు రక్షణలో భాగంగా ఎక్సైజ్ శాఖ, బీసీ వెల్ఫేర్ శాఖల ఆధ్వర్యంలో కాటమయ్య రక్షణ కిట్‌లపై శిక్షణ ఇచ్చారు. అనంతరం శిక్షణ పొందిన గీత కార్మికులకు కాటమయ్య కిట్‌లను అందజేశారు. ఎక్సైజ్ సీఐ శ్రీహరి, అధికారులు పాల్గొన్నారు.

కోటపల్లి: మండల కేంద్రంలో బుధవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో అప్పుడే మంచిగుండే తెలంగాణ మా గ్రామం నుంచే కార్యక్రమాన్ని పార్టీ నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కొట్టె నారాయణ, రాళ్లబండి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్: సెప్టెంబరు 17 తెలంగాణ విమోచన దినం కాదని విద్రోహ దినోత్సవమని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి లాల్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లో ఆయన మాట్లాడారు.

జన్నారం: మండలంలోని దేవునిగూడలో డ్రోన్‌ద్వారా గ్రామానికి చెందిన పల్లెం రిత్విక్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి పొలాల్లో యూరియా పిచికారిని చేపట్టారు. వ్యవసాయాధికారి సంగీత మాట్లాడుతూ వ్యవసాయాన్ని యాంత్రీకరణ పద్ధతిలో సాగు చేయాలన్నారు. గుర్రం గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం


జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న సీపీ అంబర్‌కిషోర్ ఝా, అధికారులు

జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో అధికారులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

దండేపల్లి సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోన నిర్వహించిన వేడుకల్లో ఎంపీడీవో జేఆర్ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ చుంచు మాధవి తదితరులు పాల్గొన్నారు. గుడిరేవు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలో మూడో తరగతి విద్యార్థి మనిసాత్విక్ కుమరం భీం వేషధారణతో ఆకట్టుకున్నాడు.

బెల్లంపల్లి/కన్నెపల్లి/చెన్నూరు: బెల్లపంల్లి, కన్నెపల్లి, చెన్నూర్ మండలాల్లో జరిగిన వేడుకల్లో పలుపార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట: మండలంలో జరిగిన వేడుకల్లో తహసీల్దార్ దిలీప్‌కుమార్, సీఐ రమణమూర్తి, ఎంపీడీవో సరోజ, మున్సిపల్ కమిషనర్ విజయ్‌కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆకుల శ్రీనివాస్, ఏవో శ్రీకాంత్, సీడీపీవో రేష్మా, ఎంఈవో శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.

వేమనపల్లి: మండలంలో తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో కుమారస్వామి, ఎస్‌ఐ కోటేశ్వర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కాసిపేట: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణసింగ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీల్‌కుమార్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజలింగు జాతీయజెండాను ఆవిష్కరించారు.

కోటపల్లి: మండలంలో నిర్వహించిన వేడుకల్లో తహసీల్దార్ రాఘవేందర్‌రావు, సీఐ బన్సీలాల్, ఎస్‌ఐ రాజేందర్, ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, వైద్యురాలు అరుణశ్రీ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్, జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కృష్ణమూర్తి పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో కోటపల్లి, సిర్సా గ్రామాల్లో నాయకులు కందుల వెంకటేష్, రాళ్లబండి శ్యాంసుందర్, పెద్దింటి స్వప్న పున్నంచంద్ జాతీయ జెండాను ఎగురవేశారు.

నెన్నెల: మండలంలో జరిగిన వేడుకల్లో ఎంపీడీవో అబ్దుల్ హై, తహసీల్దార్ పి శ్రీనివాస్, ఎస్సై ప్రసాద్, ఎఫ్‌ఆర్‌వో దయాకర్, పీహెచ్‌సీ డాక్టర్ లక్ష్మణ్, ఏవో సృజన పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవాన్ని జరుపుకున్నారు. పార్టీ అధ్యక్షుడు అంగళి శేఖర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

జన్నారం: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమర్‌షరీఫ్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

భీమిని: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో గంగామోహన్, తహసీల్దార్ బికర్ణ దాస్, ఏపీవో సత్యప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ గోపతి రవీందర్, ఆర్‌ఐ వెంకటేష్ పాల్గొన్నారు.

హాజీపూర్: మండల పరిషత్ కార్యాలయాల్లో మండల ప్రత్యేకాధికారి డీఆర్‌డీవో కిషన్, గుడిపేట 13వ బెటాలియన్‌లో కమాండెంట్ రాములు, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ అతీక్, పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ స్వరూప్‌రాజ్, జిల్లా రవాణ శాఖ అధికారి కార్యాలయంలో డీటీవో రంజిత్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మంచిర్యాల క్రైం: రామగుండం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అంబర్ కిషోర్ ఝా జెండా ఎగరవేసి వందనం సమర్పించారు. కార్యక్రమంలో ఏసీపీ రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ఏసీపీ ప్రతాప్, ఏవోలు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: మండలంలో జరిగిన వేడుకల్లో ఎంపీడీవో రాజేశ్వర్, ఏపీవో రజియాసుల్తానా, సూపరింటెండెంట్ వేణుగోపాల్, సీనియర్ అసిస్టెంట్ గిరిధర్, కార్యదర్శులు వీరేందర్ పాల్గొన్నారు.

కాసిపేట: మండలంలో జరిగిన వేడుకల్లో ఎంపీడీవో సత్యనారాయణసింగ్, తహసీల్దార్ సునీల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


జెండాను ఆవిష్కరిస్తున్న మందమర్రి మున్సిపల్ కమిషనర్ రాజలింగు, బెల్లంపల్లి ప్రభుత్వ జూనియర్ కళశాలలో..

ప్రజా సంక్షేమమే లక్ష్యం


పరేడ్‌లో పాల్గొన్న మహిళా, ఏఆర్ పోలీసులు

(5వ పేజీ తరువాయి)

వీధిదీపాలు, సెంట్రల్ లైటింగ్‌లను మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం ప్రజాసంక్షేమం దిశగా ముందుకు సాగుతుం దని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, డీఎఫ్‌వో శివ్‌ఆశిష్‌సింగ్, అదనపు కలెక్టర్ చంద్రయ్య, ఆర్డీవో శ్రీనివాసరావు, డీఆర్‌డీవో కిషన్, ఏవో పిన్న రాజేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్లు, అనిత, డీఈవో యాదయ్య, రవికృష్ణ, డీపీఆర్‌వో కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

- ఆకట్టుకున్న పోలీసు కవాతు

కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీసు కవాతు ఆకట్టుకుంది. మొట్టమొదటిసారిగా మహిళ పోలీసు కానిస్టేబుళ్లతో కవాతు నిర్విహించారు. కళాకారుల ఆటాపాట వీక్షకులను అలరించింది. వ్యాఖ్యత జనార్దన్ తన వ్యాఖ్యానంతో ఉత్సాహపరిచారు. కళాకారులు జయ జయ తెలంగాణ తెలంగాణ గీతాలకు నృత్యాలు చేసి అలరించారు. సంస్కృతిక కళాకారులు సురేందర్,రవీందర్, పోచం, కృష్ణమురళీ, నిరోషా తదితరులు ఆట పాటలతో అలరించారు.

రాష్ట్రస్థాయి ఓపెన్ ర్యాంకింగ్ క్యారమ్ పోటీలు

బెల్లంపల్లి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సీనియర్, జూనియర్ ఓపెన్ ర్యాంకింగ్ క్యారమ్ టోర్నమెంట్ పోటీలు ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో జరుగుతాయని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్. బాల్‌రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి టి రాజన్న తెలిపారు. ఖైరతాబాద్‌లోని ఆనందనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ స్పోర్ట్స్ అకాడమీ ఆడిటోరియమ్‌లలో పోటీలు నిర్వహిస్తారన్నారు. పురుషులు, మహిళలు, వెటరన్ పురుషులు, మహిళలకు సింగిల్స్ పోటీలు, అలాగే జూనిర్ అండ్ 18, యూత్ అండర్ 21, బాలురు, బాలికలకు సింగిల్స్ పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే వారే ఈ నెల 23వ తేదీలోగా తమ ఎంట్రీలను పంపించాలన్నారు. పూర్తి వివరాల కోసం 9440010404ను సంప్రదించాలని కోరారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ హాల్‌టికెట్లు తీసుకెళ్లండి

దండేపల్లి సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే అభ్యాసకులు పరీక్షల హాల్ టికెట్లను తీసుకెళ్లాలని ఓపెన్ స్కూల్ సమన్వయకర్త సంగర్స్ రాజేశ్వర్‌రావు బుధవారం ప్రకటనలో కోరారు. ఈనెల 22 నుంచి జరిగే ఓపెన్ టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు దండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్నాయని పరీక్ష రోజే అభ్యాసకులు హాల్ టికెట్స్ తీసుకవెళ్లాలన్నారు. మరిన్ని వివరాల కోసం 8309769067లో సంప్రదించాలని సూచించారు.

స్థలాన్ని ఆటో స్టాండ్‌కు కేటాయించాలి

బెల్లంపల్లి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎన్నో ఏళ్లుగా ఏర్పాటు చేసుకున్న ఆటో స్థలాన్ని ఆటో స్టాండ్‌కే కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ఆటో జేఏసీ అధ్యక్షుడు మంద రవికుమార్ అన్నారు. బుధవారం ఆటో స్టాండ్ స్థలాన్ని పరిశీలించి ఆటో డ్రైవర్లతో కలిసి మాట్లాడారు. ఆటో స్టాండ్ స్థలాన్ని ఫ్రూట్ మార్కెట్‌కు రోడ్డు నిర్మాణం చేస్తామని అధికారులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆటోయూనియన్ జేఏసీ అధ్యక్షుడు కట్ట రాంకుమార్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి


కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న సంఘం నాయకులు

దండేపల్లి సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కారించేందుకు సంఘం ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు కృష్ణ, జగన్ పేర్కొన్నారు. దండేపల్లిలో బుధవారం మండల కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వొల్లాల లచ్చయ్య(బాపు), ప్రధాన కార్యదర్శిగా అన్నం సత్యనారాయణ, కోశాధికారిగా మాదంశెట్టి కాంతయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా జాబు సుగుణాకర్, ఉపాధ్యక్షులుగా అలిశెట్టి లక్ష్మణ్, బొలిశెట్టి గంగన్న, జాయింట్ కార్యదర్శిగా తేజయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా భక్తవార్‌ఖాన్, ప్రచార కార్యదర్శిగా అజ్మీర రతిలాల్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా మధుసూదన్ నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని సన్మానించారు.

పోషకాహార లోపం నివారణకు కృషి చేయాలి

దండేపల్లి సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పోషకాహార లోపం నివారణకు అంగన్‌వాడీ టీచర్లు కృషిచేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వెంకటలక్ష్మి, మమత, వాణి, రమాదేవి సూచించారు. పోషణ్ అభియాన్ మాసం కార్యక్రమంలో భాగంగా దండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలో లక్షెట్టిపేట, దండెపల్లి మండలాల అంగన్‌వాడీ టీచర్లుకు బుధవారం శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయుడు సంగర్స్ రాజేశ్వర్‌రావు, బ్లాక్ అర్గినేటర్ లక్ష్మి, లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల అంగన్‌వాడిటీచర్లు పాల్గొన్నారు.

కన్నెపల్లి: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషన్ బీ పడాయి కార్యక్రమంపై అంగన్‌వాడీ టీచర్లకు బుధవారం కన్నెపల్లిలోని రైతు వేదికలో బెల్లంపల్లి సీడీపీవో స్వరూపరాణి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్లు ఇందిరా, విష్ణుప్రియ, సుజాత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు


మందమర్రిటౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను బీజేపీ దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సింగరేణి పాఠశాల ఆవరణలోని మనో వికాస్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు, కేకులు పంపిణీ చేశారు. బీజేపీ సీనియర్ నాయకుడు అంధుగుల శ్రీనివాస్, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: పట్టణంలోని శిశుమందిర్ పాఠశాలలో బీజేపీ నాయకులు కేక్‌కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యాల ఏమాజీ, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, పట్టణ అధ్యక్షురాలు కళ్యాణి, పాల్గొన్నారు.

కన్నెపల్లి: ప్రధాని మోదీజన్మదినాన్ని పురస్కరించుకుని కన్నెపల్లిలోని వేంకటేశ్వర ఆలయంలో గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

మందమర్రిటౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతీఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ రాజలింగు తెలిపారు. స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్తాచెదారం రోడ్లపై వేయడం వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెందుతాయన్నారు. చెత్తనుమున్సిపాలిటీ వాహనాలు వచ్చినప్పుడు అందజేయాలన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను, రోడ్లను శుభ్రంగా ఉంచాలన్నారు. పట్టణంలో ముమ్మరంగా పారిశుధ్యపనులను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ , ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే లక్ష్యం



మాట్లాడుతున్న వేణుగోపాల్‌రావు

- సర్వతోముఖాభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వ పాలన
- నాటి పోరాట యోధులను ప్రతీ ఒక్కరు స్మరించుకోవాలి
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్‌రావు

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పోరాటాలతోనే ప్రజాస్వామ్య వ్యవస్థను సాధించుకున్నామని, ప్రపంచ దేశాలకు తెలంగాణ కీర్తికిరీటమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్‌రావు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ప్రజాపాలన దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వ సలహాదారు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. బెల్లంపల్లి రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సంపత్‌కుమార్, కమాండర్ వెంకటేష్ గౌరవ వందనం సమర్పించారు. కలెక్టర్ కుమార్‌దీపక్‌తో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు 26,510 నూతన రేషన్‌కార్డులు అందించడంతో పాటు రేషన్ కార్డుల్లో 60,790 మందిని చేర్చి లబ్ధి చేకూర్చామన్నారు. జిల్లాలో 2,47,923 మంది కార్డులదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో రైతు బీమా పథకం 83,114 మంది రైతులను చేర్చి ఇప్పటి వరకు 347 మంది రైతులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున 17కోట్ల35 లక్షలు చెల్లించామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలో ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసి శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 10,503 ఇళ్లు మంజూరు కాగా, 6,682ఇళ్లు గ్రౌండింగ్ చేయబడి, 107ఇళ్లు స్లాబ్ నిర్మాణంలో ఉన్నాయన్నారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతీఆడబిడ్డకు ఆర్టీసీబస్సుల్లో ఉచితప్రయాణం కల్పిస్తున్నామన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200యూనిట్ల ఉచిత విద్యుత్తును అందిస్తున్నామని తెలిపారు.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్‌రావు

● మహిళలకు చేయూత..

ఇందిరా మహిళశక్తి పథకం ద్వారా క్యాంటీన్‌లు, మీసేవ కేంద్రాలు, చిన్న పరిశ్రమలు, ఇతర వ్యాపారలను ఏర్పాటుకు బ్యాంకే లింకేజీ ద్వారా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక చేయూతను ప్రభుత్వం అందిస్తోందన్నారు. విద్యారంగ బలోపేతంకోసం ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు గతంలో ఎన్నడూ లేని విధంగా 40శాతం డైట్, 200శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచామన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేస్తుందన్నారు. అంతర్గత రోడ్లు..

- మిగతా 7లో



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కళాకారులు

ఎంతోమంది ప్రాణ త్యాగంతోనే తెలంగాణ ఏర్పాటు



జెండా వందనం చేస్తున్న డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

మంచిర్యాల క్రైం, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎంతో మంది ప్రాణత్యాగం వల్లనే తెలంగాణ ఏర్పడిందని డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రేంసాగర్‌రావు నివాసం వద్ద బుధవారం ప్రజాపాలనదినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసి వందనం సమర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్, నాయకులు పూదరి తిరుపతి, నాయకులు, పాల్గొన్నారు.

మందమర్రిటౌన్ : పట్టణంలోని మార్కెట్ సెంటర్ వద్ద జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్ గౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సొత్కు సుదర్శన్, ఆకారపు రమేశ్, శ్రీనివాస్, ఎండీ జమీల్, పైడిమల్ల నర్సింగ్, బి. శంకర్, మంద తిరుమల్ రెడ్డి, ఇసాక్, షరీఫ్ పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: రామకృష్ణాపూర్ పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వొడ్నాల శ్రీనివాస్, పుర మాజీ చైర్మన్ జంగం కళ, బొద్దుల ప్రేమ్‌సాగర్, మేకల శ్రీను, అఫ్జల్‌లాడెన్, గోపురాజం, వేల్పుల మల్లేశ్, బత్తులశ్రీనివాస్, రామస్వామి, రామకృష్ణాపూర్ మండలం యూత్ వైస్ ప్రెసిడెంట్ బోనగిరి రవీందర్, పందిరి లింగయ్య, శారద పాల్గొన్నారు.

బీఆర్ఎస్ భవన్‌లో జెండా ఆవిష్కరణ



నస్పూర్‌లో బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

నస్పూర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): జాతీయ సమైక్య దినోత్సవం సందర్భంగా నస్పూర్‌లోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే నడిపెల్లిదివాకర్‌రావు జాతీయజెండాను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నస్పూర్, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, సత్యం, జిల్లా నాయకులు గోగుల రవీందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సత్తయ్య, బండి రమేష్, అకునూరి సంపత్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సాయుధ పోరాటం గొప్పది



అమరువీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గొప్పదని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పోరాట వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బీజేపీలకు రైతాంగ సాయుధ పోరాట గొప్పతనం తెలియదన్నారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, చందు, రంజిత్‌కుమార్, ప్రేమ్‌కుమార్, రాములు, రాజ్‌కుమార్, స్వామి,రమేష్, ఎల్లయ్య, సరిత, రమాదేవి, మహేష్, బాపు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

జన్నారం,సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిని బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నర్సయ్య మాట్లాడుతూ సేవలందించిన ప్రతీ ఒక్కరికి గుర్తింపు లభిస్తుందన్నారు. విలేకరులు లింగన్న, మల్లేశ్, చంద్రశేఖర్, సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

● బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి



వెల్గనూర్ ఉన్నత పాఠశాలకు డ్యుయల్ డెస్క్‌లు అందజేసి విద్యార్థులతోపాటు కూర్చున్న రఘునాథ్ వెరబెల్లి

దండేపల్లి సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బాగా చదువుకొని మంచి స్థానంలో నిలవాలని, విద్యతోనే మంచి భవిష్యత్ ఉంటుందని వెరబెల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి కోరారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దండేపల్లి మండలం వెల్గనూర్ ప్రభుత్వ పాఠశాలకు బుధవారం 30 డ్యూయల్ డెస్క్ బెంచీలు, బుక్ ర్యాంక్స్‌లను అందించారు. త్వరలో మరిన్ని ప్రభుత్వ పాఠశాలలో కూడా డెస్క్ బెంచీలను అందజేస్తామని రఘునాథ్ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు బందెల రవిగౌడ్, పత్తిపాక సంతోష్, లక్షెట్టిపేట మాజీ జడ్పీటీసీ ముత్తె సత్తయ్య, గూడెం పీఏసీఎస్ చైర్మన్ బెదుడ సురేష్, నాయకులు రాజయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, తులసి, కిషన్, సత్తయ్య, ఏసయ్య, సంతోష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లైబ్రరీకి సామగ్రి వితరణ

హాజీపూర్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్‌రావు మండలంలోని చందనాపూర్ పునరావాసకాలనీలో గల అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లైబ్రరీ కోసం 20 కుర్చీలు, నాలుగు ర్యాక్‌లు, నాలుగు టేబుల్లు వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోష్, మంచిర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముకేశ్‌గౌడ్, మోటపలుకుల తిరుపతి పాల్గొన్నారు.

ఘనంగా విమోచన దినోత్సవం



చెన్నూరులో వేడుకలో పాల్గొన్న బీజేపీ నాయకులు



దండేపల్లిలో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న బీజేపీ నాయకులు

చెన్నూరు, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూరు బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ జాతీయ జెండా ఎగురవేశారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం సేవా పక్షంలో భాగంగా పట్టణంలోని ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, నాయకులు వెంకటకృష్ణ, శ్రీపాల్, రాజశేఖర్, పున్నం, సమ్మయ్య, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్, శ్రావణి, తిరుపతి, శ్రీనివాస్, వెంకటనర్సయ్య, శ్రీనివాస్, శివకృష్ణ, మాణిక్, శంకర్, దుర్గా ప్రసాద్, రామయ్య, రాజేష్, రాజు, రామ్ తదితరులు పాల్గొన్నారు.



హాజీపూర్‌లో జెండా ఎగురవేస్తున్న నాయకులు

మందమర్రిటౌన్: పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లో జాతీయ జెండాను బీజేపీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేశ్, జనార్దన్, రంగు శ్రీనివాస్, దీక్షితులు, సంజీవ్‌రావు, రాజేందర్, సత్యంబాబు, కళ్యాణం శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేమనపల్లి: మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్, మండల కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, రమేష్‌గౌడ్, నాయకులు అజయ్ కుమార్, శ్రీకాంత్, మధునయ్య, కిశోర్, మొగిలి, లస్మయ్య, సమ్మయ్య, అంజన్న, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

దండేపల్లి: మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో బీజేపీ మండల అధ్యక్షుడు బందెల రవిగౌడ్, మాజీ అధ్యక్షుడు రాజయ్య, నాయకులు సురేందర్, నాయకులు సంతోష్, సురేష్, రాకేష్, అనిల్, వెంకటేశ్వర్లు, సత్యనారా యణ, మల్లేష్, గురువయ్య, శంకరయ్య, హరీష్ ,రామన్న భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

భీమిని: బిట్టూరుపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో అధ్య క్షుడు సత్యనారాయణ, రమేష్ గౌడ్, గట్టు నరేష్ గౌడ్, ఇప్పకాయల వెంకటేష్, కొంక శ్రీనివాస్, పొట్లపల్లి శేఖర్, కోట మల్లేష్ పాల్గొన్నారు.

హాజీపూర్: మండలంలోని నర్సింగాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొల్లిశెట్టి అశ్విన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్ణమూర్తి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మారు వెంకటరెడ్డి, నాయకులు మెండు తిరుపతి, చెలిమల శ్రీనివాస్, మంచికట్ల మల్లేశ్, యాదగిరి సురేశ్, నల్ల సాయి, ఆడెపు లక్ష్మణ్ పాల్గొన్నారు.

వైభవంగా విశ్వకర్మ జయంతి

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): వాస్తు శిల్పి విరాట్ విశ్వకర్మజయంతిని బుధవారం కలెక్టరేట్ కార్యాలయం ఆవర ణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రప టానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు, కలెక్టర్ కుమార్ దీపక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, అదనపు కలెక్టర్ చంద్రయ్య, ఆర్డీవో శ్రీనివాసరావు, అధికారులు పురుషోత్తం, విశ్వకర్మవారసులు విజయ్‌కుమార్, రమేష్ పాల్గొన్నారు. కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు కస్తూరి శ్రీనాథ్‌చారి, ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌చారి, హరీష్‌చారి, నాగరాజు, భగవాన్‌చారీ, విశ్వబ్రహ్మణులు పాల్గొన్నారు. మంచిర్యాల పట్టణంలోని రాజీవ్‌నగర్, ఆర్పీ రోడ్డులో పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, గాజుల ముకేష్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు, కృష్ణమూర్తి, శ్రీదేవి, సతీష్‌రావు, మురళీ, రాకేష్‌రెన్వ, చిరంజీవి పాల్గొన్నారు.



మందమర్రిలో వీరబ్రహ్మేంద్రస్వామి చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

నెన్నెల: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ సంఘం మండల అధ్యక్షుడు దురిశెట్టి రవీంద్రచారి, సంఘం నాయకులు సుద్దాల జగన్మోహన్‌చారి, చెన్నోజు శ్రీనివాసు, సురేష్, భాస్కర్, సత్తెన్న, మనోహర్, రాజమౌళి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి: మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో అఖిల భారతీ య విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్ట వెంకటేష్‌చారి, పట్టణ గౌరవ అధ్యక్షుడు దర్శనాల గంగారాం, పట్టణ అధ్యక్షుడు నూతుల శ్రీకాంత్, నాయకులు వెంకటేష్, లక్ష్మీనారాయణ. శ్రీధర్, కరుణచారి, సత్యనారాయణ, తిరుపతి, లక్ష్మణ్. రవీందర్, జనార్దన్, సురేష్, మురళి, సాయి పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, రాజయ్య, శ్రీనివాస్, రాజయ్య, వేణు, సిరికొండ లింగాచారి, గొల్లపల్లి బ్రాహ్మ ణచారి, వలబోజు రాజవీరు, బ్రహ్మచారి, కిషోర్, సాయి, రాజేందర్, ఎర్రోజు శ్రీనివాస్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

జన్నారం: మండలంలో జరిగిన వేడుకల్లో విశ్వబ్రాహ్మణుల సంఘం మండల అధ్యక్షుడు నర్సయ్య, మండల కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి కొత్త శ్రీనివాస్, నాయకులు శేఖర్, బానోజ్, కొత్తపల్లి అశోక్, దక్షిణమూర్తి పాల్గొన్నారు.



విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్

కన్నెపల్లి: మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ భగవాన్ జయంతిని విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు.

బెల్లంపల్లి: పట్టణంలో విశ్వ బ్రాహ్మణులు విరాట్ విశ్వకర్మ యజ్ఞం వైభవంగా నిర్వహించారు. బజార్ ఏరియాలో విశ్వకర్మ సం ఘం నాయకులు కులబాంధవులు ర్యాలీ చేపట్టారు.

చెన్నూరు: పట్టణంలోని విశ్వ కర్మ భవన్‌లో ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో మహిళలు కోలాటాలు ఆడుతూ నృత్యాలు చేశారు. విశ్వ బ్రహ్మణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: మొట్టమొదటి ఇంజనీర్ విశ్వకర్మ అని బీఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షు డు నాతాడి శ్రీధర్‌రెడ్డి అన్నారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఏరియాలోని అన్ని గనుల వద్ద జెండా ఎగురవేసి వేడుకలు నిర్వ హించారు. కార్యక్రమంలో నాయ కులు ఐలవేని శ్రీనివాస్, జీడీ ప్రభాకర్, రాగం రాజేందర్, కలవేని స్వామి, భూంపల్లి రమేష్, బోయిన మల్లయ్య, కట్కూరి సతీష్, జెల్ల తిరుపతి, ఆజ్మీర గణేష్, గోల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబరు 2 వరకు ప్రత్యేక వైద్యశిబిరాలు

● కలెక్టర్ కుమార్ దీపక్

చెన్నూరు, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అక్టోబరు 2 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. బుధవారం స్వశక్తి నారి శశక్తి పరివార్‌లో భాగంగా చెన్నూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన స్త్రీ, శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా అక్టోబరు 2 వరకు నిపుణుల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించి మహిళలకు వైద్యసేవలు అందిస్తామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రి, అయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ శిబిరాల్లో మహిళలు, యువతులు, పిల్లలకోసం ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సరైన పౌష్టికాహారం తీసుకోవడంపై అవగాహన కల్పిస్తారన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో అనిత, వైద్య విధాన పరిషత్ పర్యవేక్షకుడు కోటేశ్వర్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్, వైద్యులు సత్యనారాయణ, ప్రసాద్, కృపాబాయి, భీష్మ, శ్రీధర్, సుధాకర్‌నాయక్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



చెన్నూరు ఆసుపత్రిలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్